



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబరు 20, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## బీఎల్ సంతోష్‌ను అరెస్టు చేయొద్దు

**ఆయన కూడా సిట్ ఎదుట హాజరు కావాలి.. కేసులో దర్యాప్తునకు సహకరించాలి..**

**నోటీసును ఢిల్లీ కమిషనర్‌కు పంపండి.. ఆయన దానిని సంతోష్‌కు అందజేయాలి**

**'ఎమ్మెల్యేల' కేసులో హైకోర్టు ఆదేశాలు.. సిట్ నోటీసు జారీపై స్టేకు నిరాకరణ**

హైదరాబాద్, మొయినాబాద్ ఫాంహౌజ్‌లో ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బొమ్మరబెట్టు లక్ష్మీ జనార్దన్ సంతోష్ (బీఎల్ సంతోష)ను తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు అరెస్ట్ చేయరాదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు హైకోర్టు నిర్దేశించింది. సంతోష్ కూడా సీఆర్పీసీ 41ఏ నిబంధనలను పాటించాలని, సిట్ ఎదుట హాజరై దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించింది. ఈనెల 21న తమ ఎదుట హాజరు కావాలంటూ సంతోషకు సిట్ జారీ చేసిన నోటీసుపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. సదరు నోటీసును సంతోషకు అందజేయాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు నిర్దేశించింది. తదుపరి విచారణను ఈనెల 22కు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించి ఈనెల 21న తమ ఎదుట హాజరు కావాలని, సిట్ కార్యాలయమైన బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రావాలని సంతోషకు సిట్ సీఆర్పీసీ 41ఏ కింద నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, సంతోషకు నోటీసు అందజేయడానికి ఢిల్లీ పోలీసులు సహకరించడం లేదని, ఆయనకు నోటీసు అందజేయడానికి తమకు అనుమతి ఇవ్వడం లేదని పేర్కొంటూ సిట్ హైకోర్టులో మధ్యంతర పిటిషన్‌ను దాఖలు చేసింది. అదే సమయంలో, సిట్ నోటీసును సవాల్ చేస్తూ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు.

కంకర కష్టాలు..

## కస్తూరిబాకు ఎన్నాళ్లు..?



- ఒక్క సీసీ రోడ్డు వేయడానికి ఇన్ని ఏండ్ల..?
- ఏళ్లు గడుస్తున్నాయి కానీ రాళ్లు తేలుతున్నాయి..?
- రాజకీయ నాయకులు ప్రశంసలకు పబ్లిసిటీ కోసం ఓచ్చిపోతున్నారు తప్ప ఫలితం లేదు..?
- గెలిచిపోయిన నాయకులు హామీలిచ్చి వదిలేశారు..? మళ్లీ గెలిచిన నాయకులు చేస్తారా...?
- పిల్లలను చూడడానికి వచ్చే తల్లిదండ్రులు తలకాయలు పలికే పరిస్థితి నెలకొంది రాళ్లను చూస్తే...?

(గంగపురం సాయి గౌడ్) సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్

ఏండ్ల క్రితం స్థాపించిన పాఠశాల కస్తూర్బా గాంధీ పాఠశాల ఇలాంటి పాఠశాలలో విద్యార్థులు చదువుతున్నారు. కానీ ఆ విద్యార్థులకు చదువు చెప్పనీకి వస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా నాన్న అవస్థలతో బైకుపై వస్తే ప్రమాదాలు నెలకొల్పే పరిస్థితి ఈ కంకరపై ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నారు గత రాజకీయ నాయకులు 8 9 సంవత్సరాల క్రితం హామీలు ఇచ్చి ఫోటోలకే పరిమితమై అభివృద్ధికి నోచుకోలేదు గ్రామాలలో మండల స్థాయిలో గల్లీ గల్లీ నా అభివృద్ధి జరుగుతుంది కానీ ఆ గ్రామాలలో మండలాలలో నుండి వచ్చే విద్యార్థులు గిరిజన తండాలకు సంబంధించిన కస్తూర్బా గాంధీ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు మాత్రం రవాణా మార్గం లేకుండా కంకర తేలి కింద పడుతున్నా కానీ కనికరం లేని ప్రజాప్రతినిధుల పరిస్థితి ఇట్లా ఉంది,రోడ్డు రవాణా లేక మా పాఠశాలకు రావాలంటే నాయకుడు కూడా దూరమైపోతున్నారని యాజమాన్యం కూడా గతంలో మొరపెట్టుకుంది గ్రామంలో ఉన్న ప్రతినిధులు కూడా ఎన్నోసార్లు అధికారులకు సమావేశంలో వినతి పత్రాలు ఇచ్చిన కానీ ఈనాటికి కూడా అమలు కాని వాటిని పరిష్కరించే పరిస్థితి కూడా నెలకొల్ప లేదని అంటున్నారు రాజకీయ నాయకులకు ఓటర్లు ముఖ్యం కానీ ఆ ఓటరు పిల్లలు ముఖ్యం కాదా అని అక్కడ ఉన్న ప్రజలు అంటున్నారు.గెలిచిన నాయకులన్న ఇకనైనా ఈ రోడ్డు మార్గం వేసి పిల్లల సంతోషాన్ని తల్లి తండ్రుల ఆనందాన్ని నెలకొల్పుతారా లేదా అని ఆలోచిస్తున్నారు.

# అధికార పార్టీకి సవాల్‌గా హామీలు!

## ఎన్నికలకు టీఆర్ఎస్ సమాయత్తం..

- హామీలు అమలు చేయాల్సిన అనివార్యత
- మునుగోడు ఉప ఎన్నిక ఫలితంతో బహిర్గతం
- యువతపై ప్రభావం చూపనున్న నిరుద్యోగ భృతి
- ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియ!
- ఇంకా పూర్తిగా అమలుకాని రైతు రుణమాఫీ
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ ఎప్పుడు జరిగేను!
- ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ఎప్పటికందేను!



హైదరాబాద్, సాధారణ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న అధికార టీఆర్ఎసకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సవాలుగా మారనున్నాయా? ఎన్నికలకు వెళ్లేందుకు ముందే హామీలను అమలు చేయాల్సిన అనివార్యత ఏర్పడిందా? వీటికి నిధులు సర్దుబాటు చేయడం, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం సీఎం కేసీఆర్‌కు పెను సవాలే కానుందా? అంటే ఔననే అభిప్రాయాలే వినిపిస్తున్నాయి. ఇటీవల హోరాహోరీగా సాగిన మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ విజయం సాధించినా.. అక్కడి రాజకీయ వాతావరణం చూశాక హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అనివార్యత ఏర్పడిందని అంటున్నారు.

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో పాత హామీలను అమలు చేస్తామని చెప్పడంతోపాటు అనేక కొత్త హామీలు కూడా అధికార పార్టీ ఇవ్వాల్సి వచ్చింది. వీటిని తప్పక అమలు చేస్తామని పదే పదే విశ్వసనీయంగా చెప్పాల్సివచ్చింది. దీనికి అనేక అంశాలు తోడవడంతో మొత్తంగా కారు వేగం కాస్తంత పెరిగి గెలుపు గీత దాటేసింది. కానీ, ఈ పరిణామాలను విశ్లేషిస్తే.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడంపై దృష్టి పెట్టాల్సిన అనివార్యత స్పష్టమవుతోంది. గతంలో ఇచ్చిన హామీల్లో ప్రధానంగా.. చదువుకున్న యువతకు నిరుద్యోగ భృతి, సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించడం, రూ.లక్ష వరకు రుణమాఫీ చేయడం వంటివి ఉన్నాయి. దీనికితోడు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు అందించడం, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడం వంటివి చేపట్టాల్సి ఉంది. మరోవైపు కీలకమైన ఉద్యోగాల భర్తీ అంశం ఉండనే ఉంది.



## స్వాముల బస్సు బోల్తా

### కేరళలో ప్రమాదం18 మంది ఏలూరు వాసులకు గాయాలు

- ఓ బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలు
- బస్సులోని మరికొందరికీ స్వల్ప గాయాలు
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది
- పథనంతిట్ట రోడ్డు మలుపులో ప్రమాదం
- అతివేగం, అజాగ్రత్తే కొంపముంచాయ్
- దర్శనం చేసుకుని వస్తుండగా ఘటన

ఏలూరు, కేరళలోని శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకుని తిరిగివస్తున్న క్రమంలో ఏలూరు జిల్లాకు చెందిన స్వాములు ప్రయాణిస్తున్న బస్సు బోల్తా పడింది. శబరిమలకు 45 కిలో మీటర్ల దూరంలో పథనంతిట్ట రహదారిపై మూల మలుపువద్ద జరిగిన ఈ ప్రమాదంలో బస్సులోని మొత్తం 40 మందిలో 18 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్రగాయాలు కాగా, ఎనిమిదేళ్ల బాలుడికి పక్కటెముకలు విరిగిపోయి, వెన్నెముక కూడా దెబ్బతిన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాద ఘటన తెలిసిన వెంటనే పథనంతిట్ట కలెక్టర్ సహా అధికారులు స్పందించి క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాలుడు సహా తీవ్రంగా గాయపడిన వారిని కొట్టాయంలోని వైద్య కళాశాలకు తరలించి శస్త్రచికిత్స చేసినట్టు కేరళ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జి తెలిపారు. ప్రమాదం ?

- మిగతా 2వ పేజీలో



## గుడిపల్లిలో సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి

పీ. ఏ. పల్లి నవంబర్ 19 వార్త మిర్రర్ : రోలకల్లు గ్రామంలో,సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి పెద్ద అమ్మ సైదమ్మ జ్ఞాపకార్ధంగా మొదటి వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలోని వృద్ధులు వితంతువులు పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గౌలిగిరి మాట్లాడుతూ తన సంపాదించిన ప్రతి రూపాయలో కొంత భాగాన్ని సిఎస్ ఫౌండేషన్ ద్వారా వారి అవసరాల నిమిత్తం వారికి కావాల్సిన వస్తువులను సమకూరుస్తున్నాను. రాబోవు రోజులలో సిఎస్ ఫౌండేషన్ ద్వారా మరింత లబ్ధించేకూరలా పయనం చేయాలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంపొందించేలా ఒక క కొత్త ప్రణాళికతో మీ ముందుకు వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు వెంకన్న తో పాటు సర్పంచ్ లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ సరిత నరసింహ , సర్పంచులు శేఖర్ రెడ్డి,పరమేష్,సుధాకర్ రెడ్డి,సెక్రటరీ వినోద్, మరియు కుటుంబ సభ్యులు రామచంద్రం చిన్నయ్యలు పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు

కాప్రా, వార్త మిర్రర్,నవంబర్19: కార్తీక మాస ఏకాదశి సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,ఏఎస్ రావు నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి,కమలానగర్ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక నిర్వహించారు.ఆలయ కమిటీ మెంబర్స్ కాసం వెంకటహరి గుప్త,మల్క రమాదేవి,గొల్ల పద్మ, నాయకులు మురళి,వెంకట్ రాజు,రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.



## చెరుకుపల్లి లో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం

డిండి నవంబర్ 19 వార్త మిర్రర్ : ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం లో భాగంగా గ్రామపంచాయతీ లో స్వచ్ఛత రన్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామపంచాయతీ పరిధిలో "స్వచ్ఛత రన్" కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులు అందరితో పరుగు కార్యక్రమం నిర్వహించారు.. గ్రామస్థుల అందరి తోటి బహిరంగ మల మూత్ర విసర్జన చేయమని ప్రతి ఇంటికి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ,ఇంటి నుండి వెలువడిన తడి చెత్త, పొడి చెత్తని సేకరించి గ్రామపంచాయతీ కి అందిస్తామని, అందరూ ఇంకుడు గుంతలు ,మరుగు దొడ్లను ఉపయోగించుకుంటామని 100 శాతం ఓడిఎఫ్ ంగా చేసి గ్రామపంచాయతీ కి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమం లో, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎన్నికైన ఉదరి రాజునీ సన్మానించిన చల్లమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి రాజు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైన సందర్భంగా రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చల్లమల్ల కృష్ణారెడ్డి, చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా నియమానికి సహకరించిన ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి స్రవంతి రెడ్డి, టి పి సి సి సభ్యులు చలమల్ల కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో నా వంతు పాత్ర నిర్వహిస్తానని కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నందగిరి భీమయ్య, ముప్పిడి సైదుల్ గౌడ్,శ్యామకూర రాజయ్య, కేతరాజు అచ్చయ్య ఊదరి శ్యాంసుందర్, పందుల రాజేష్, ఊదరి మహేష్, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, ఊదరి మహేష్, తదితరులు పాల్గొన్నారు,



## బడంగ్‌పేటలో ఘనంగా ఇందిరా జయంతి వేడుకలు

బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పాత గ్రామ పంచాయతీ చౌరస్తాలో స్వర్గీయ ఇందిర గాంధీ జయంతి కార్యక్రమాన్ని పెద్ద బావి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి పాల్గొని పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, బండారి మనోహర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, మహిళ అధ్యకురాలు అమృత నాయుడు, నాయకులు జంగయ్య, ఎర్ర జైహింద్, నవారు మల్లారెడ్డి, పుట్టగాళ్ల జగన్, గట్టు బాలక్రిష్ణ, గుర్రం లక్ష్మారెడ్డి, వెంకట్ గౌడ్, మధుసూదన్ రెడ్డి,సుర్ణగంటి విజయ్, యాదయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, గోరిగే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## యువజన విభాగం జిల్లా నాయకుడు విటాయిపల్లి రమేష్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు విటాయిపల్లి టిఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్ అన్నారు ఆమనగల్ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మిఠాయిపల్లి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్లో చేరే ప్రయత్నం చేస్తున్నారని అనడం సిగ్గుచేటని ఈ మాటలను ఎంపీ అరవింద్ వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తెలంగాణలో తిరగనియ్యబోమని విటాయిపల్లి రమేష్ హెచ్చరించారు లోపాయ కారి ఒప్పందంతో కాంగ్రెస్ మద్దతుతో బిజెపి ఎంపీగా గెలిచిన నీవు ఎమ్మెల్సీ కవితను విమర్శించే స్థాయి నీకు లేదని ఇలాంటి అనుచిత వాక్యాలు చేయడ%శీ% చిల్లరా రాజకీయాలు మానుకోవాలన్నారు పార్లమెంటులో ఎంపీ అరవిందు తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఏనాడు మాట్లాడలేదన్నారు పసుపు బోర్డు తెస్తానని బాండు పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసిన వ్యక్తి బీజేపీ ఎంపీ అరవింద్ అని అలాంటి వ్యక్తి నిరధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు ఎంపీ అరవిందు ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని విటాయిపల్లి రమేష్ డిమాండ్ చేశారు



రాజకీయంగా పోటీ పడాలిగాని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా మాజీ కన్వీనర్ జంతుక కిరణ్. నాయకులు డోలు మహేందర్. మహేష్ పాల్గొన్నారు.

## కమలా సాహూ నేషనల్ సర్వీస్ అవార్డు పొందిన మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమ అధ్యక్షురాలు

### మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.. జాతీయస్థాయి అవార్డు పొందిన మాదిరెడ్డి సంధ్యారెడ్డి

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ : జాతీయస్థాయిలో అవార్డునిచ్చి తమ బాధ్యతలను మరింత ముందుకు సాగడానికి ప్రోత్సహించిన జాతీయస్థాయి సీనియర్ సిటిజన్స్ సంఘానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమ అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. శనివారం ఆమె మహాలక్ష్మి మహిళా మండలి సభ్యులతో కలిసి మాట్లాడుతూ జాతీయస్థాయిలో కమలా సాహూ సోషల్ సర్వీస్ అవార్డును ఈ నెల 16న కర్ణాటకలోని మైసూర్ లో అవార్డును పొందడం గర్వంగా ఉందని ఆమె తెలిపారు. మరింతమహిళలు సామాజిక సేవా రంగాలలో తమ సంస్థ ద్వారా 40 సంవత్సరాలుగా నిరీక్షణ బాల్యవివాహాలు భ్రూణ హత్యలు బాలికల అత్యాచారాలు తో పాటు ఆర్థిక స్వాలంబన వైపున మహిళలను నిలబెట్టడం కోసం సమ భావనసంఘాలను గ్రూపులను తయారు చేయడం జరిగిందని ఆమె తెలిపారు .మహిళలకు ప్రోత్సాన్ని అందించి ముందుకు తీసుకెళు తున్నటువంటి ఇలాంటి సోషల్ సర్వీస్ సంస్థలను మరిన్ని ముందుకు రావాలని ఆయన తెలిపారు .నేటి మహిళా వంటింటి కుందేలు కాకూడదు అని మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదని ఆమె తెలిపారు. తమ సంస్థలో 40 మంది సభ్యులు ఉన్నారని వారి సహకారం ఎన్నటికీ మర్చిపోలేనిదని ఆమె గుర్తు చేశారు. మహిళలపై వివక్షత కారణంగా మహిళలు వెనుకబాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు .16 రాష్ట్రాలకు సంబంధించిన మూడు వేల మంది సీనియర్ సిటిజెన్స్ మైసూర్లో అవార్డులు పొందడం అందులో తాను సైతం



ఉండడం మరింత సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇందుకు సహకరిస్తున్నటువంటి సమాజంలోని ప్రతి ఒక్కరికి తన కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల యాదమ్మ చెరుపల్లి జయలక్ష్మి పగిడిమర్రి యాదమ్మ వనం యాదమ్మ సంధ్య భాగ్యమ్మ సుమతి జానకి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ఇందిరా

### టీపీసీసీ కార్యదర్శి ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : పేదల అభ్యున్నతే లక్ష్యంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు వంటి సంచలన నిర్ణయాలు తీసుకున్నారని టీపీసీసీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు . అధికారంలోకి వచ్చిన వెంటనే గరిబి హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారన్నారు . మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని దిల్ సుఖ్ నగర్ లో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ గారి విగ్రహానికి గడ్డి అన్నారం మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్ తో కలిసి టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 1980 లో భారత ఉక్కు మహిళ ఇందిరా గాంధీ మూడవసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ముందు, భారత బడ్జెట్ ను పార్లమెంట్ లో సమర్పించిన ఏకైక మహిళా ఆర్థిక మంత్రి ఇందిరా గాంధీ. ఇందిరా గాంధీ, ఆర్థిక మంత్రిగా, ఫిబ్రవరి 28, 1970 న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారని జేపిఆర్ అన్నారు . ఆమె ప్రధానిగా ఉన్న కాలంలో, ప్రధాన గా పద్నాలుగు బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీదేనని అన్నారు. రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని ఆమె తీసుకున్నారని తెలిపారు , 1971 లో భారతదేశం పాకిస్తాన్తో యుద్ధంలో విజయం సాధించగా, ఈ సంఘటన బంగ్లాదేశ్ ఏర్పడటానికి దారితీసిందన్నారు. నాలుగు సంవత్సరాల తరువాత అమృత్సర్లోని గోల్డెన్ టెంపుల్లోని సిక్కు తీర్థయాత్రలో ఆపరేషన్ బ్లూస్టార్ ద్వారా సిక్కు ఉగ్రవాదులను అంతం అందించడానికి ఈ ఆపరేషన్ నిర్వహించిందన్నారు..

## ఎంపీ అరవింద్ ఇంటిపై దాడి అప్రజా స్వామికం

### బీజేపీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ (వార్త మిర్రర్) : నిజామాబాద్ లోక్ సభ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ నాయకుల దాడిని బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు . ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పై రోజు రోజుకు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. ప్రజావ్యతిరేకతతో అభద్రతా భావానికి లోనై ఒక పార్లమెంటు సభ్యుని ఇంటి పై రాళ్ల దాడితో ఆస్తి నష్టం చేసి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం చాలా సిగ్గుచేటన్నారు. ఎంపీ అరవింద్ ఇంటిపై దాడులు చేసిన వారి పైన కఠిన చర్యలతో తీసుకోవాలని కొలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ దాడికి కారణమైనటువంటి కల్వకుంట్ల కవిత పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు.. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి వహించాలన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ తమ తీరు మార్చుకోకపోతే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ పాల్గొన్న చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి

రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం బడంగ్ పేట్ యందు ఈ రోజు 19-11-2022 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ జరిగినది. అంతకుముందు వారోత్సవాలలో భాగంగా ఈరోజు మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఝాన్సీ రాణి ఇందిరాగాంధీ ల జన్మదిన సందర్భంగా వారి ఫోటోలకు పూలమాల వేసి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. వారోత్సవాలలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముగింపు కార్యక్రమంలో ప్రముఖులచే బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించి వాటిని ఉపయోగించుకొని జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో బడన్గ పేట్ హైస్కూల్ హెచ్ ఎమ్ అర్జున్ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి జానకిరాములు మరియు కళాశాల అధ్యాపకులు శుస్మిత శ్రీనివాస చారి శంకర్ అనిల్ కుమార్ అనురాధ గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ముగింపు సభను విజయ వంతం చేశారు. గ్రంథాలయ సిబ్బంది



సత్యనారాయణ యాదయ్య జైహింద్ ప్రసన్న పిలోత్రి రాజు విష్ణు శరత్ కార్తీక్ గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు: కలెక్టర్

భువనగిరి నవంబర్ 19 వార్త మిర్రర్ : పిల్లలలో పఠనాసక్తి పెరిగేలా తరచూ గ్రంథాలయాలను సందర్శింపజేయాలని, గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని, వాటిని సద్వినియోగపరచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు జిల్లా కేంద్ర గ్రంథాలయములో మహిళా దినోత్సవం కార్యక్రమము నిర్వహించబడింది. సభాధ్యక్షులుగా జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, పిల్లలలో చదివే అలవాటు పెరగాలంటే కమ్యూనిటి రీడింగ్ చేయించాలని, తల్లిదండ్రులు పిల్లలను తీసుకొని గ్రంథాలయాలకు తరచూ రావాలని, పిల్లలలో పఠనాసక్తిని పెంచాలని, గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలతో బిగ్గరగా చదివించినట్లయితే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి బుధవారం నాడు నిర్వహించి బుధవారం బోధన కార్యక్రమంలో విద్యార్థులతో బిగ్గరగా చదివించే పద్ధతి అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయం లోపల పుస్తకాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రంథాలయంలో సభ్యులుగా చేరారు.ఈ కార్యక్రమంలో ముందుగా మాజీ ప్రధాని సర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. స్థానిక కౌన్సిలర్ నజీమా



నసీన్, 23 వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు లావణ్య, పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం. సుధీర్, గ్రంధపాలకుడు టి.మధుసూధన్ రెడ్డి, వైజయంతి, గ్రంథాలయ ఉద్యోగులు టి.రుకోధర్, టీ.యాదగిరి స్వామి, కావ్య , శ్రీను, అంజనేయులు, సంపత్, జంపయ్య , తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల కోసం బెంచీలు వేయించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం వారికి అనుకూలంగా ఉన్నటువంటి బెంచీలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రయాణికులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అమనగల్ బస్టాండ్ శ్రీకాంత్.మరియు చారి, సుక్క వెంకటేష్, దేవరకొండ నగేష్ మహబూబ్, మాజీ వార్డ్ మెంబర్ మల్లేష్ నాయక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,చంద్రశేఖర్, సత్యం.శ్రీనివాసరెడ్డి,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు స్వచ్ భారత్‌పై అవగాహన కల్పించిన జెడ్పిటిసి దశరథ్ నాయక్

కడ్తల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి ఆశ్రమ విద్యార్థులకు ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మైసిగండి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పించారు వారితో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు ప్రతి ఒక్కరు మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మన గ్రామం మన మండలం మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు విద్యార్థులు స్వచ్ఛభారత్ విషయంలో ఇతరులకు ఆదర్శం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ వైస్ ఎంపీపీ ఆనంద్ ఎంపీడీవో రామకృష్ణ సర్పంచ్ తులసిరామ్ వార్డు సభ్యులు పత్తి చందర్ జవహర్లాల్ తులసి రామ్ డైరెక్టర్ లాయక్ అలీ కో ఆప్షన్ సభ్యురాలు పుష్ప నాయకులు హర్యానాయక్ సుధీర్ శ్రీను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## పార్థివ దేహానికి పూలమాలవేసి ఆర్థిక సహాయం అందించిన జి ఎస్ ఆర్ యువసేన నాయకులు

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామానికి చెందిన సామ రామచంద్రయ్య అనారోగ్యం తో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబానికి పరామర్శించి,సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ 5000/- మెండే కొండల్ యాదవ్ 3000,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ రామస్వామి , జి ఎస్ ఆర్ యువసేన నాయకులు బర్కం గణేష్, రాయికంటి గిరి, ఈశ్వర్, సురేష్, శ్రీకాంత్, మల్లేష్, కుమార్ శివ కుమార్, నర్సిహ్మ వార్డ్ సభ్యులు తెరాస జి ఎస్ ఆర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు



## అమంగల్ శాంతినగర్ యువకులకు క్రికెట్ కిట్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అభినవ్ రెడ్డి, రవి, మల్లయ్య కాలనీ యువకులు ముజాహిద్,సాయి,వంశీ మణికంఠ,కళ్యాణ్,టిల్లు,మధు, పాల్గొన్నారు

## బండి సంజయ్ తో కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గూండాల దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 19 : శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తో కలిసి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నివాసానికి వెళ్లి టీఆర్ఎస్ గూండాల దాడి చేసిన ప్రదేశాన్ని పరిశీలించి దాడి వివరాలు తెలుసుకొని దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఎంపీ అరవింద్ ఇంటి వద్ద బండి సంజయ్ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీది పిరికిపంద చర్య, బీజేపీ ఎదుగుదలను ఓర్వలేకే భౌతిక దాడులు, నిజామాబాద్ ఎంపీ ఇంటిపై దాడి టీఆర్ఎస్ నాయకుల డైరెక్షన్ లోనే జరిగింది, రాజకీయాల్లో విమర్శలకు, ప్రతి విమర్శలు చేయాలి కానీ భౌతిక దాడులకు దిగడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు కూన శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం

వార్త మిర్రర్, కోరుట్ల 19 : మల్లాపూర్ మండలంలో వెంకటేశ్వర కళ్యాణ మండపంలో 58,06,728 రూపాయల విలువగల 58 కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు 37,15,000 రూపాయల విలువగల 101సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్.మాట్లాడుతూ.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేద కుటుంబాల్లో ఆనందం నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి ఓ పెద్ద కొడుకులా మారిన కేసీఆర్ ఎన్నో పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పథకాలను అమలు చేస్తున్నారని, పుట్టిన పాప నుంచి కాటికి కాలు చాచే పండు ముసలి వరకు ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో మరెన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి, మండల ఎంపిటిసి , సర్పంచులు , మండల కో ఆప్షన్ మెంబర్, టిఆర్ఎస్ , కార్యకర్తలు , నాయకులు, లబ్ధిదారులు మరియు మహిళలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సుభాష్‌నగర్ డివిజన్‌లో ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

సుభాష్ నగర్ డివిజన్, వార్త మిర్రర్ నవంబర్ 19 : శనివారం డివిజన్ పరిధిలో జన హిత సేవా ట్రస్ట్ మరియు మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వైద్యం మరియు వైద్య పరీక్షలను చేయడానికి ఉచితంగా క్యాంపు ను అందరు సద్వినియోగం చేసుకోవాలని, అందరికీ అన్ని సౌకర్యాలు ఉండేల చర్యలు తీసుకుంటను అని అన్నారు, నా డివిజన్ లో ఈ ఉచితంగా మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసిన జనహిత సేవా ట్రస్ట్ వారికి మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి కూడా క్యాంప్ లో వైద్య సేవలు, సౌకర్యాలు ఎలా చేస్తున్నారో స్వయంగా అక్కడ డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు, అలాగే ఈ డివిజన్ చాలా మురికి వాడలు కల్గిన ప్రాంతం కాబట్టి 6 నెలలకు ఒకసారి మెగా క్యాంప్ ను ఇక్కడి వారి కొరకు ఏర్పాటు చేయాలని ట్రస్ట్ వారిని కోరారు, ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సోమ శేఖర్ రెడ్డి, ట్రస్ట్ వారు రవి కుమార్, మహిళా డాక్టర్ లు, మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ డాక్టర్లు స్థానిక నాయకులు రవి, విజయ్, వెంకట స్వామి పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం తేవాలి

### మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి.. పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మరియు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా వైస్ చైర్మన్ సత్యం తో అకస్మాత్తుగా ధాన్యాన్ని తనిఖీ చేయడం జరిగింది ఆమనగల్లు మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ధాన్యాన్ని విక్రయానికి తెచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు, కేంద్ర నిర్వాహకులకు సూచించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. దళారి వ్యవస్థను సమూలంగా నిర్మూలించి రైతులకు మద్దతు ధర కల్పించే %శీ%దుకే కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ఆమనగల్ మార్కెట్ యార్డ్ పరిధిలోని ఆమనగల్లు కర్తల తలకొండపల్లి ,మాడుగుల మండలాల పరిధిలో 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ చేయూత తో రైతులు కష్టాల నుంచి వైదొలిగి వ్యవసారంగానికి పూర్వవైభవం ఏర్పడిందని తెలిపారు. రైతుల సంక్షేమ విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు రైతులు విక్రయించిన వరి ధాన్యానికి సంబంధించి వారం రోజుల్లో ప్రభుత్వం వారి ఖాతాలో డబ్బు జమ చేస్తుందని చెప్పారు మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు రూపొందించి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ద్వారా ప్రభుత్వానికి నివేదించామని చైర్మన్ వెల్లడించారు రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు రైతులను మోసగించేవారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని అన్నారు కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి సరోజ సూపర్వైజర్ శ్రీశైలం, సీఈవో దవేందర్, డైరెక్టర్లు రమేష్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ రమేష్ రైతులు తదితరులు ఉన్నారు

# ఆమనగల్‌లో ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండల కేంద్రంలో ఘనంగా మాజీ ప్రధానమంత్రి శ్రీ ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలు రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి పాల్గొని శ్రీ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవకుడు పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ ప్రెసిడెంట్ బిక్యా నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఎంఏ ఖలీల్, మండల అధ్యక్షులు మంగ్లీ రాములు, యాట నర్సింహా, డిసిసి కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణా నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు వస్పుల శ్రీశైలం, రామకృష్ణ. ఖాదర్, గాజుల కృష్ణయ్య, పర్వతాలు తాలూకా కార్యదర్శులు అలీం, రాఘవేందర్, సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, నవీన్ నాయక్ వాటర్ బాబా, గాజుల సురేష్, తోట శ్రీను యాదవ్, తోట పర్వతాలు, దుడ్డు కృష్ణ యాదవ్. గబ్బర్, ఫిరోజ్, ఫరీద్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు





## ఆర్కపల్లి హై స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ ఆర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ పాఠశాల ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి క్రీడా దుస్తులు పంపిణీ ఉప్పల వెంకటేష్ కు విద్యార్థుల ప్రత్యేక కృతజ్ఞతలు ఘనంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆర్కపల్లి గ్రామంలో 200 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, మీరు పుట్టిన ఈ గడ్డకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అని అన్నారు ఆర్కపల్లి సర్పంచ్ జంగయ్య ఉప సర్పంచ్ బిక్కు గౌడ్ కోరిన మేరకు గ్రామపంచాయతీకి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా వాటర్ ఫిల్టర్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది తదనంతరం గ్రామంలో పర్యటిస్తూ గుడిసెలు వున్నా ఇండ్లను నిర్ధారణచేసి ఆర్కపల్లి గ్రామంలో గుడిసె లేని ఇల్లును తీర్చి దిద్దుతానన్నారు అన్నారు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు 11 మంది కుటుంబాలకు ఇల్లు నిర్మిస్తానని చెప్పారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూలాల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధా స్కూల్ చైర్మన్ తోలు తిరుపతయ్య స్కూల్ చైర్మన్ బిక్కుయ్య ఈ కార్యక్రమంలో మాడ్గుల్ ఎంపీపీ పద్మ రెడ్డి గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ఉప సర్పంచ్ బిక్కు గౌడ్ తలకొండపల్లి ఎంపీపీ మాజీ లక్ష్మీదేవి రఘు రాములు తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతి నరసింహ్మా సెట్టు మరియు గ్రామ యువకులు పెద్దలు తోలు జంగయ్య , గ్యార మహేందర్, గణేష్ వీరేష్, శివ, శేఖర్ యాదగిరి శరణ్ మల్లేష్ పాల్గొన్నారు



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పిటిసి దశరథ నాయక్. పి ఏ సి ఎస్ గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలోని రైతు వేదికలో పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, అధ్యక్షతన ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ బొప్పిడి గోపాల్ తో కలిసి జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ గంప వేంకటేష్ గుప్త, ప్రారంభించారు, ఈ సందర్భంగా జడ్పిటిసి, పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలును ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవడం జరుగుతుంది తెలిపారు. రైతులు ఎవరు దళారులను నమ్మి మోసపోవొద్దు అని అన్నారు చివరి గింజ వరకు ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడవొద్దు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఉప సర్పంచ్ వెంకటేష్, టీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, వార్డు సభ్యులు పవన్, ప్రమీల, అలివేల, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ లయక్ అలీ, మాజీ వార్డు సభ్యురాలు బొగురమ్మ, నాయకులు రంగయ్య, బండ లింగం, భిక్షపతి, రాఘవులు, బాల్ రాజ్, శ్రీశైలం యాదవ్, యాదయ్య, శివలింగం, శ్రీనివాస్, మహేష్,దేవేందర్, సాయికుమార్, ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

## నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోబోం ఎంపీ అరవింద్ క్షమాపణ చెప్పాలి

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి



యాదాద్రి వార్త మిర్రర్ : ఎంపి ధర్మపురి అర్వింద్ అత్యంత నీచంగా మాట్లాడుతూ, రాజకీయాలను దిగజారుస్తున్నారని, అవగాహన రాయిత్యానికి నిలువెత్తు రూపం, సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితపై విమర్శలు చేయడం కాదు దమ్మంటే పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలి. అర్వింద్ కు భవిష్యత్తులో పుట్టగతులుండవన్నారు.



## వీరస్వామి గౌడ్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్. గుండాల మండలం, సుద్దాలలో గ్రామ సర్పంచ్ గూడ రవీందర్ గౌడ్ గారి తండ్రి కీ.శే గూడ వీరస్వామి గౌడ్(మాజీ ఉపసర్పంచ్, పోలిస్ పటేల్) పరమపదించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి, వారి మృతిపట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి గౌడ్ ప్రభాకర్ రెడ్డి గూడ మధుసూదన్ బత్తిని ఐలయ్య దంతూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## దళిత-బంధు లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత-బంధు పథకం లబ్ధిదారులను పార్టీలకు అతీతంగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని బిజెపి పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పత్రిక ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూన్నారు. దళిత-బంధు పథకం లబ్ధిదారులను దారిద్ర్యరేఖ దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన వారిని ఎంపిక చేసే అవకాశం గ్రామ సభల ద్వారానే సాధ్యం అవుతున్నదని అన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన కడారి గణేష్ (30) ఇటీవల ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందాడు మృతుని కుటుంబ సభ్యులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన రూ. 5 వేల ఆర్థిక సహాయని ఫౌండేషన్ సభ్యులు శనివారం మృతుని భార్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్ , నాగరాజు గౌడ్ , అంజి యాదవ్ , జంగయ్య , చంద్రయ్య , జంగయ్య తదితరులు ఉన్నారు



## సంపూర్ణ స్వచ్ఛత కోసం మా గ్రామం సైతం అంటూ విద్యార్థుల ప్రతిజ్ఞ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : స్వచ్ఛభారత్ స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రపంచ మురుగుదొడ్డి దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని బాధలపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని ప్రజలు తమ పరిసర ప్రాంతాలతో పాటు తమ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛతను పాటించాలని విద్యార్థులు ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ కరస్పాండెంట్ కొల్లిపాక రమాకాంతరావు,గ్రామ సర్పంచ్ శోభారాణి, కార్యదర్శి శైలజ, అంగన్వాడి కార్యకర్త సునీత, ఆశా కార్యకర్త రాణి, వార్డు కౌన్సిలర్లు రాము, అనసూయ, గ్రామ సిబ్బంది రామనాథం తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండల కేంద్రంలో పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నల్గొండ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి ఉమాశంకర్, రెమిడాల మధు, ముప్ప ముత్తిరెడ్డి, బోడ శ్రీను, గంగారపు గణేష్, ఎడ్ల మహాలింగం, కర్రే శంకర్, చోల్లేటి శ్రీకాంత్, మాస నరేష్, జిట్టా శ్రీకాంత్, పామనగుల్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పోలీసు ఎస్సై మరియు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత పొందిన వారికి బుట్లు, టీషర్టు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అభ్యర్థులకు బూట్లు,టీషర్టు అందజేశారు. పోలీస్ ఈవెంట్ ఉద్యోగాల్లో ఉత్తీర్ణత సాధించాలని, ఉద్యోగం కోసం కృషి చేయాలని లక్ష్యం చేరుకున్నంత వరకు పోరాడాలని సూచించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వైద్యం ఉపాధి అనే నినాదంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మార్చాల గ్రామానికి ఫౌండేషన్ నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిజామోద్దీన్,మాజీ వార్డు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఖాలీల్,రామానుజన్, నామాని శ్రీనువాసులు,అదిరాల యదయ్య,ఆవ తిరుపతి,రామస్వామి,బీరయ్య,మేకల స్వామి,ఓర్సు యాదగిరి, మధు,శివ కుమార్,పాషా,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్,హసన్,రాఘవేందర్ యాదవ్, జగన్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు




## మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ శ్రవణ్

వార్త మిర్రర్, మల్కాజ్గిరి : మల్కాజిగిరి : మల్కాజిగిరి డివిజను పరిధిలో మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డివిజన్ బిజెపి కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ తెలిపారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నెరేడ్ మెట్ ప్రాంతంలో నూతనంగా వేసిన రహదారులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. కాలనీ వాసులతో కలిసి స్థానికంగా జరుగుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి కాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో కాలనీ ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, బీజేపీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేత

### టీ పీ సీ సీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్ వార్త మిర్రర్ : పేదరిక నిర్మూలన నినాదాన్ని ఉపయోగించి అధికారంలోకి వచ్చిన గాంధీ గారిబి హటావో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను రూపొందించిందన్నారు . 1980 లో భారత ఉక్కు మహిళ ఇందిరా గాంధీ మూడవసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ముందు, భారత బడ్జెట్ ను పార్లమెంట్ లో సమర్పించిన ఏకైక మహిళా ఆర్థిక మంత్రి ఇందిరా గాంధీ. ఇందిరా గాంధీ, ఆర్థిక మంత్రిగా, ఫిబ్రవరి 28, 1970 న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారని జేపిఆర్ అన్నారు . ఆమె ప్రధానిగా ఉన్న కాలంలో, ప్రధాన గా పద్నాలుగు బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీదేనని అన్నారు. రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని ఆమె తీసుకున్నారని తెలిపారు , 1971 లో భారతదేశం పాకిస్తాన్తో యుద్ధంలో విజయం సాధించగా, ఈ సంఘటన బంగ్లాదేశ్ ఏర్పడటానికి దారితీసిందన్నారు. నాలుగు సంవత్సరాల తరువాత అమృత్సర్లోని గోల్డెన్ టెంపుల్లోని సిక్కు తీర్థయాత్రలో ఆపరేషన్ బ్లూస్టార్ ద్వారా సిక్కు ఉగ్రవాదులను అంతం అందించడానికి ఈ ఆపరేషన్ నిర్వహించిందన్నారు..మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఇందిరా గాంధీ గారి విగ్రహానికి మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్ తో కలిసి నివాళులు అర్పించడం జరిగింది.



## భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



మిర్యాలగూడ వార్త మిర్రర్: భారతదేశ ప్రథమ మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ, జయంతి వేడుకలు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రాఘవ థియేటర్ చౌరస్తాలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత ,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలో లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, పీసీసీ డెలిగేట్ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాగారు. బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశంలోని బ్యాంకులను జాతీయ చేసి జాతికి అంకితం ఇచ్చినదని, గరీబీ హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిందని, హరిత విప్లవంతో ఆకలి చావుల నిర్మూలన కు కృషిచేసిన దీర వనిత అని కొనియాడారు. బహుళార్థక ప్రాజెక్టుల నిర్మించి రైతాంగానికి ఎన్నుముకగా నిలిచారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల్ల శ్రీనివాసు, బాలు, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు చాంద్ పాషా, తమ్మడ బోయిన అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

వార్త మిర్రర్, కోరుట్ల 19 : కోరుట్ల పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా స్థానిక కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మిషన్ సాహసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థినిలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా గత వారం రోజుల నుండి వివిధ కళాశాలలో ఈ కోరుట్ల పట్టణంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని వారితో ప్రదర్శన చేయించడం జరిగిందని వారు తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి మహిళలందరికీ ఆదర్శమని ఆడదంటే అబల కాదు సబలని నిరూపించిన మహిళ ఝాన్సీ రాణి అని కొనియాడారు.ఝాన్సీ లక్ష్మీబాయినవంబరు 19, 1828లో వారణాసి లో జన్మించారు. భారతదేశంలోని ఝాన్సీ రాజ్యానికి రాణిగా ప్రసిద్ధికెక్కినది. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. 1857 లో భారత దేశంలోని ఇతర రాజ్యాలతో కలిసి బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామనికి నాయకత్వం వహించి పోరాటం చేసింది. భారతదేశం "జోన్ ఆఫ్ ఆర్క్" లాగా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయిందని వారు అన్నారు.అతిధులు బట్టు హరికృష్ణ ,ఇందిరా, నాయకురాలు




భావన,జిల్లా కన్వీనర్ సాయి,జిల్లా విస్తరక్ నల్ల నవీన్, నగర కార్యదర్శి మడవేని సునీల్,రాహుల్,ప్రణయ్ ,సంజీవ్,పవన్,శ్రవణ్,తరుణ్,విహార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కి నివాళి అర్పించిన జువ్వాడి కృష్ణారావు

వార్త మిర్రర్, కోరుట్ల 19 : స్వాతంత్ర్య సమర యోధులు మాజీ ప్రధాని,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 105 వ జయంతి సందర్భంగా నివాళి అర్పించడం జరిగింది.కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ బ్రిటీషు పాలన నుంచి దేశం విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారని, 1947 నుండి 1964 వరకు నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో, ఇందిరా గాంధీ ప్రధాని నెహ్రూ కి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసిందని,1959 లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా,1964 లో రాజ్యసభ ఎంపీగా, లాల్ బహుదూర్ శాస్త్రి మంత్రి వర్గంలో సమాచార మరియు ప్రసార శాఖ మంత్రిగా,మరియు ప్రధాని గా భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రిగా. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు మరియు 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసి దేశం కోసం ఎన్నో విప్లవాత్మక అభివృద్ధి పనులు చేసిందని, ప్రైవేట్ బ్యాంకుల జాతీయకరణ,రాజభరణల రద్దు, పాకిస్థాన్ తో యుద్ధం చేసి గెలిచి బంగ్లాదేశ్ దేశం ఏర్పాటుకు పునాదులు వేస్తు గరిబి హటావో అనే నినాదం ఇచ్చి పేదల అభ్యున్నతి కోసం పోరాడిన ధీర వనితని, మన దేశాన్ని ఎన్నో రంగాలలో దేశ అభివృద్ధి కోసం కృషి చేసినా ఘనత ఇందిరా గాంధీ. సొంతం అని,ఆపరేషన్ బ్లూ స్టార్‌లో గోల్డెన్ టెంపుల్‌లో సైనిక చర్యకు ఇందిరా గాంధీ ఆదేశించిన తర్వాత , ఆమె స్వంత అంగరక్షకులు మరియు సిక్కు వేర్పాటు వాదులు 31 అక్టోబర్ 1984న ఆమెను హత్య చేయడంతో ఒక గొప్ప నాయకురాలిని దేశం కోల్పోయిందని పేర్కొనడం జరిగింది.ఈ



కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ అద్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న,పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అద్యక్షులు పసుల కృష్ణాప్రసాద్, మండలం ఉపాధ్యక్షులు ముహమ్మద్ నబీ, పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శులు ఎంబెరి సత్య నారాయణ, చిట్మెల రంజిత్ గుప్తా, హమీద్,నజ్జు భాయ్,ఇర్షాద్ కోరుట్ల నియోజకవర్గం



## సీఎం సహాయనిది చెక్కును అందజేసిన ఎంపీ పొతుగంటి రాములు

### జడ్పిటిసి భరత్ ప్రసాద్ పోతుగంటి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన బొడికే.సరిత W/o రాజు కి ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన రూ.14,000 చెక్కును, హైదరాబాద్ లో ఎంపీ క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ రాములు మరియు కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్ ప్రసాద్ రాజుకు అందజేశారు అదేవిధంగా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ చెందిన నాయకులు హైదరాబాద్ లో ఎంపీ క్యాంప్ నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మరియు కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ప్రసాద్ ని కలిసి పడకల్ గ్రామానికి సిసి రోడ్లు మరియు హైమాస్ లైట్ల కి నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీ రాములు ని కోరారు

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సంస్థాన్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికంగా అష్ట ఐశ్వర్యాల తో వర్ధిల్లాలని నారాయణపూర్ గ్రామం అభివృద్ధి చెందాలని ఆ అభివృద్ధిలో నా కృషి ఉండాలని ఆ లక్ష్మీనరసింహస్వామి వేడుకున్నానని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు



## దళిత బంధు పథకం ద్వారా జీవితంలో స్థిరపడుతున్న దళితులు: మైనంపల్లి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా అనేకమంది దళితులు జీవితంలో స్థిరపడుతున్నారు అని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శనివారం మౌలాలి డివిజన్ పరిధిలోని క్రియేటివ్ నగర్ లో దళిత బందు పథకం ద్వారా చంద్రకాంత్ నూతనంగా ఏర్పాటుచేసిన దీవిటి రైస్ కిరణం జనరల్ స్టోర్స్ షాప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని అన్ని విధాల ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,సతిష్ కుమార్, సత్తయ్య,ఆదినారాయణ,సంతోష్ నాయుడు,మంద భాస్కర్, గౌలికర్ శైలేందర్, సందీప్, దుర్గేష్,నవాబ్,రాజు,జానీ,నాగారాజు, గీతగుప్త,జాన్ బి,పద్మా, తోట నాగేష్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండలో 27 నుండి రైతు సంఘం రాష్ట్ర మహాసభలు-పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఈనెల 27 ,28 ,29 తేదీలలో నల్గొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం రాష్ట్ర మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలలో రైతు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే ఉద్యమాలకు కార్యచరణ రూపొందించినట్లు చెప్పారు. ఈ మహాసభలకు ఆల్ ఇండియా కిసాన్ సంఘ అధ్యక్షులు డాక్టర్ అశోక్ దావేలే ,ప్రధాన కార్యదర్శి హన్నాన్ మూళ్ళ, సహాయ కార్యదర్శి డా.విజ్జు కృష్ణన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈనెల 27న భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రైతుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్,సీఐటీయూ జిల్లా నాయకులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గాయం వీరారెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, ఊర్మిళ, తిరుపతి రామ్మూర్తి, యాదగిరి రెడ్డి, రామకృష్ణ, సైదులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ సందర్భంగా 2కె రన్ ను జండా ఊపి ప్రారంభం



వార్త మిర్రర్, కోరుట్ల 19 : కథాలపూర్ మండల కేంద్రం లో అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ సందర్భంగా 2K రన్ ను జండా ఊపి ప్రారంభించిన కథాలపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు. ఎం.ఆర్.ఓ రవీందర్ ఎంపీడీవో జనార్ధన్ కథాలపూర్ ఎస్ ఐ రామచంద్రం కథాలపూర్ ఎంపీ టీ సి సభ్యులు గసికంటి లత వేణు ఉప సర్పంచ్ పుంద్ర రాధ నారాయణ రెడ్డి కార్యదర్శి కరోభార్ అంగనివాడి టీచర్స్ ఆశలు వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గోన్నారు

# ఎన్ఐటిలో సీటు సాధించిన విద్యార్థినీ అభినందించిన ఐక్యత ఫౌండేషన్


## పై చదువుల కొరకు ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం లింగారెడ్డి పల్లికి చెందిన విద్యార్థి బెనర్జీ ఎన్ ఐ టి సాధించినందుకు అభినందనలు తెలుపుతూ ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆంగ వైకల్యం ఎదురొచ్చిన విజ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదని నిరూపించిన విద్యార్థి అభినందించి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ చధవాలని పట్టుదల ఉంటే విజ్ఞానం ఎ ఒక్కరి సొత్తు కాదని అది అ%శీ%దరిసొత్తు అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు వెల్దండ మండల పరిధిలోని లింగా రెడ్డిపల్లి గ్రామానికి చేందిన బేనర్జీ తన చిన్న వయస్సులోనే బోను కాన్సర్ కి గురై తన కాలును కోల్పోయాడు తండ్రి అనారోగ్యనికి గురై మంచానికి పరిమితం అయి ఉండటంతొ తల్లీ కూలి పనులు చేస్తు ఓపక్క కుటుంబానికి పోషిస్తూ మరోపక్క కన్న కొడుకును ఉన్నతంగా చదివించాలని తాపత్రయపడి చదివించింది తల్లీ నమ్మకాని ఓమ్ము చేయకుండా కష్టపడి చదివి ఎన్ ఐ టి వరంగల్ లో సిటు సంపాదించినాడు పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఉండటం తో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆ విద్యార్థికి అండ గా నిలిచి 10000 రూపాయల ను అందిచారు.అన్ని విధాలుగా అండగా ఉంటానని చదువును ఆపకూడదని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్.పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, సత్యం, మాజీ సర్పంచ్ శ్రీరామ్, నెంట రాజు, కొండల్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న చల్ల వంశీచందర్‌రెడ్డి

## తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నిర్వహించినటువంటి ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్ల వంశీచంద్ రెడ్డి విచ్చేసి,ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాములు సర్పంచులు శ్రీశైలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డోకూరు ప్రభాకర్ రెడ్డి రఘు మా రెడ్డి చంద్రారెడ్డి రామస్వామి గౌడ్ జంగయ్య సుదర్శన్ రెడ్డి శ్రావణ్ కుమార్ రెడ్డి దశరథం విష్ణు దాస్య నాయక్ మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు యూత్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్ ఆరిఫ్ సత్యం శంకర్ ప్రవీణ్ రెడ్డి వెంకట్ రమేష్ సాయినాథ్ శ్రీకాంత్ రెడ్డి గోపాల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు 1994 1995 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల అయినటువంటి కూరెళ్ల లింగస్వామి కోనేటి ఎల్లయ్య దాసరి నరసింహ జెట్టి సైదులు వరగాంతం శ్రీనివాస్ మొదలుగువారు కలిసి జడ్.పి.హెచ్. పాఠశాలలో లోని 25వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వైరా అధిక మరియు ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వచ్చి ప్రారంభోత్సవం చేసిన చిట్యాల మున్సిపల్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ 1994 95 జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల అయినటువంటి వీళ్ళందరూ ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు వాళ్ళని హృదయపూర్వక అభినందిస్తూ చిట్యాల పట్టణంలో ఉన్నటువంటి పాఠశాలలో చిన్న చిన్న సమస్యలు ఉన్నందున ఆ సమస్యలకు సీసీ కెమెరాలు ఎంత తోడ్పడతాయని అన్నారు అలాగే పాఠశాలలో ఉన్నటువంటి ప్రతి వస్తువుకుప్రభుత్వ ఆస్తులకు ఎంతో సెక్యూరిటీ ఉంటుందని అన్నారు ఇలాంటి కార్యక్రమాల్ని పూర్వ విద్యార్థుల అయినటువంటి అందరు ముందుకు రావాలని కోరారు మున్సిపల్ చైర్మన్ తరుపున నుంచి కూడా ఎటువంటి సహాయం అయినా తక్షణమే చేయడానికి సిద్ధంగా ఉన్నామని మా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని త్వరలో నే కరెంట్ స్థంబాలు ఏర్పాటు ఛేహిస్తామని ఎస్ ఎమ్ సి చైర్మన్ బాధ్యతలను అనుసరిస్తున్న తిరుని మెచ్చుకుని శుభాకాంక్షలు తెలియజేశారు వారితో పాటు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య కోనేటి కృష్ణ జిట్టా పద్మా బొందయ్యా సిలువేరు మౌనిక శేఖర్ కో ఆప్షన్ సభ్యులు రుద్రవరం పద్మ యాదయ్య గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ టిఆర్ఎస్ నాయకులు శివ ప్రసాద్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలో తదితరులు పాల్గొన్నారు

# అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అటవీ హక్కులను నిర్ధారించాలి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : అటవీ హక్కుల చట్టం అమలు విషయంలో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం వలన జరుగుతున్న అవకతవకలను నివారించాలని నల్లగొండ జిల్లాకు అటవీ హక్కుల చట్ట అమలు తీరుపై పర్యవేక్షణకు వచ్చినటువంటి అసిస్టెంట్ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ సర్వేశ్వర్ రెడ్డి కి తెలం గాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం కేంద్ర కమిటీ సభ్యులు ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ నల్లగొండ సూర్య పేట జిల్లాలో అటవీ హక్కుల చట్టం అమలు విష యంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ప్రభు త్వం సూచనలు అనుసరించకుండా చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, చట్టం ప్రకారం గ్రామసభ అత్యంత ప్రధానం అయినప్పటికీ గ్రామ సభను నామమాత్రం చేశారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఎఫ్ఆర్సి కమిటీలకు శిక్షణ ఇవ్వలేదని లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించే విషయంలో చట్టంలో పేర్కొన్న సాక్ష దారాలు కాకుండా ఇతర అంశాలను ఆధారంగా లబ్ధిదారులను గందరగోళం చేస్తూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అటవీ హక్కులను నిర్ధారించగలరని లేకపోతే సంబంధిత రైతులను కలుపుకొని భవిష్యత్తు లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్ కుర్ర శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్, జిల్లా నాయకులు ఎర్ర నాయక్, జగన్ నాయక్ ,వీరన్న ,ప్రభాకర్, పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ పరిశీలించడం జరిగింది పనుల విషయంలో అవకతవకలు లేకుండా చూడాలని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లులకు సూచించారు . మున్సిపల్ వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి జిట్టా చంద్రకాంత్ చిత్రగట్టి ప్రవీణ్ వనపర్తి శేఖర్ పోకల రమేష్ జిట్ట శేఖర్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిజెపి నేత జక్కుల రామ్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ : కేంద్ర ప్రభుత్వ భారతీయ జనతా పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం ఎంత ధైర్యం ఉంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు టిఆర్ఎస్ పార్టీ అల్లరి మూకలతో ఎంపీ ఇంటిపై దాడి చేసి ఇంట్లో ఉన్న మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ ఇంటిని ధ్వంసం చేసిన టిఆర్ఎస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .యాదాద్రి బిజెపి నాయకులు జక్కుల రామ్ యాదవ్ డిమాండ్ చేశారు

## బిర్ల అయిలయ్యతోనే ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి

### బిర్ల ఫౌండేషన్ ఆలేరు ప్రజలకు అప్పన్న హస్తం



యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో ఎన్నో సంవత్స రాలుగా ప్రతి గ్రామంలు తిరుగు తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాలకు ఆపదలో ఉన్న కుటుంబాలకు బిర్ల ఫౌండేషన్ నుంచి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్న బీర్ల అయిలయ్య నియోజక ప్రజలు అభిమానిస్తారు . ఆర్థిక ఇబ్బందులతో చదవలేని చిన్నారులకు చదువులు చెప్పిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న కుటుంబ పోషకులు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకుంటున్న బిర్ల ఫౌండేషన్ ను ఆలేరు ప్రజలు ఆదరిస్తున్నారు రానున్న ఎలక్షన్ లో టి పి సి సి సభ్యులు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిర్ల అయిలయ్యకు. బ్రహ్మాండమైన ఆదరణ ఉందని ప్రజల మన్నెలను పొందిన ఆయిలయ్యని గెలిపించు కుంటే నియోజక వర్గంలో బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరూ బాగుపడతారని రాజకీయ విశ్లేషకుల స్పందన. ఆలేరు నియోజకవర్గ ప్రజల ప్రజల అభిమతం.



## కోరుట్ల అయ్యప్పదేవాలయ సమాచారం

వార్త మిర్రర్, కోరుట్ల 19 : అయ్యప్పస్వామి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి మూలవిరాట్టుకు, తులసిమాలలకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పాలెపు రాముశర్మ నిర్వహించారు. అనంతరం శ్రీ చిదురాల నారాయణ గురుస్వామి అయ్యప్ప దీక్ష తీసుకునే స్వాములకు మాలాధారణ చేశారు. ఈరోజు వరకు 122 మంది స్వాములు అయ్యప్ప దీక్ష తీసుకున్నారు.ప్రతి నెల మాస శివరాత్రిన నిర్వహించే శ్రీ గణపతి హవన సహిత రుద్ర చండీ హొమం 22వ తేదీ మంగళవారం కలదు. ఆసక్తి గల వారు ముందుగా తమ పేరు నమోదు చేసుకోగలరు.




## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో బృంద గాన పోటీలు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో జాతీయ బృందా గాన పోటీలు సర్వేలు గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొని హిందీ సంస్కృతం ప్రాంతీయ జానపద పాటలు పాడారు. అలాగే ఈ పోటీలలో హిందీ సంస్కృతం విభాగంలో చౌటుప్పల్ గురుకుల స్కూల్ మొదటి స్థానం పొందారు. ప్రాంతీయ జానపద పాటల విభాగంలో సర్వేల్ గురుకుల పాఠశాల మొదటి స్థానం గెలుపొందింది అని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర కృష్ణ, సర్వేలు గురుకుల ఇంచార్జ్ దామోదర్ రామారావు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. న్యాయ నిర్ణయితలుగా శర్మ ప్రభాకర్ విచ్చేసి అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రదా నోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు చేకూరి వెంకటేష్ గౌడ్ ,పాఠశాల ఉపాధ్యాయులు బ్రాంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ భారతరత్న కీ.శే ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళీలు అర్పించి వృద్దులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల గుడిసెలను ఇండ్లుగా చేసి దేశ ఆర్థిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేసి దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన గొప్ప కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ,అందె నరేష్ యాదవ్,జక్కిడి చంద్రరెడ్డి,రాసమల్ల యాదయ్య,ఏపూరి సత్తీష్, గుత్తా రవీందర్ రెడ్డి,మైలరం రాములు,బైకని నరేందర్, చిలువేరు నర్సింహ్మా,దోటి లింగస్వామి,చింతల లింగస్వామి,చేక్క కిరణ్, జక్కిడి నర్సిరెడ్డి,ఏపూరి శివయ్య పాల్గొన్నారు



## మహా పడిపూజా కార్యక్రమంలో ఎల్బీనగర్ తెరాస ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్‌గౌడ్

రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : ఈ రోజు ఉదయం నాగోల్ గ్రామంలో పిల్లాయిపల్లి నర్సింగ్ ఆద్వర్యంలో వారి నివాసంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు . ఈ మహా పడిపూజా కార్యక్రమంలో ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పాల్గొని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలొ అయ్యప్ప స్వాములు మహేష్ గురుస్వామి శ్రీశైలం స్వామి చెరుకు సంతోష్ గౌడ్ ,నల్లవెల్లి శ్రీను స్వామి సగ్గు వేణు స్వామి పిలాయిపల్లి జంగయ్య చెంచల శ్రీనివాస్ పంగ సిఖింధర్ చిరంజీవి స్వామి తదితరులున్నారు.

## నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి పై దాడి నీ తీవ్రంగా ఖండిస్తున్నాము

### బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్



రంగారెడ్డి వార్త మిర్రర్ : నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ నివాసంపై టిఆర్ఎస్ గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ తెలియజేశారు. కెసిఆర్ కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ గూండాలు ఎంపీ అరవింద్ ఇంటి పైన దాడి చేసి వస్తువులను ధ్వంసం చేశారు. ఎంపీ అరవింద్ తల్లి గారిని బెదిరించిన టిఆర్ఎస్ గుండాలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని రవి గౌడ్ డిమాండ్ చేశారు.



## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవం పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

అల్విన్ కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 19 : శనివారం 124 డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థానం యొక్క 12వ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ధర్మకర్తలతో హెూమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పోశెట్టిగౌడ్, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఐలయ్య గౌడ్, లింగయ్య, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి



షాపూర్ నగర్ , వార్త మిర్రర్ నవంబర్ 19 : శనివారం మాజీ ప్రధాన మంత్రి ఉక్కు మహిళ భారతరత్న కీ.శే ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా షాపూర్ నగర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన టీపీసీసీ ప్రతినిధి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి అనంతరం మాట్లాడుతూ పేదల గుడిసెలను ఇండ్లుగా చేసి దేశ ఆర్థిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేసి దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన గొప్ప కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని అన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మి,129 డివిజన్ మెంబర్ షిప్ ఇంఛార్జి నీలి రహమతుల్ల,డిసిసి ఆర్గనైజ్ సెక్రెటరీ సాల్మన్ రాజు, కమలమ్మ, రమణ,సత్య నారాయణ, లక్ష్మీ దేవి, అచ్చెమ్మ, అమ్మాజీ, సరోజా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఎగ్జామ్స్ లో క్వాలిఫై అయినా అభ్యర్థులకు షూ టీషర్ట్స్ మెటీరియల్స్ అందించిన ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి



తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం కేంద్రంలో కానిస్టేబుల్ మరియు ఎస్సై పరీక్షలకు పాసైన విద్యార్థులకు షూస్ మరియు ట్రాక్స్ పంపిణి కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ డైరెక్టర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అందజేయడం జరిగింది గ్రామ యువకులకు క్రికెట్ వాలీబాల్ కిట్లు రెండు కావాలని అడగడం ద్వారా అదేవిధంగా క్వాలిఫై అయిన వారికి గ్రౌండ్ లెవలింగ్ గురించి తెలియజేయడం ద్వారా వరప్రసాద్ రెడ్డి గారు స్పందించి వెంబడే గ్రౌండ్ ని క్లీన్ చేయమని చెప్పడం జరిగింది యువకులు కోరినటువంటి స్పోర్ట్స్ కిట్టు ని అందజేస్తామని తెలియజేయడం జరిగింది యువకులు ఐక్యత ఫౌండేషన్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు. నూనె రాఘవేందర్, మ్యాక భారత్ రెడ్డి ,పోతుగంటి విజయకుమార్ మల్లయ్య జగన్ పి సురేష్ శ్రీశైలం రమేష్ హరీష్ కుమార్ శ్రీరాములు ఈ శ్రీకాంత్ బి యాదయ్య పి శ్రీశైలం బి శ్రీను సురేష్ జ శ్రీను పి కృష్ణ సందీప్ కే మలేష్ పి కర్ణకర్ శ్రీకాంత్ నవీన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్ ఎల్ ఏ గారు బస్ డిపోను ఏర్పాటు చెయ్యండి సీపీఐ నాయకుల వినతి



జగతగిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 19 : శనివారం జగతగిరిగుట్టలో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు విచ్చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ను సీపీఐ నాయకులు కలిసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బస్ డిపోను ఏర్పాటు చేసి స్థానికుల సమస్యను పరిష్కరించాలని, అదే విదంగా 348/1 లో కబ్జాలు జరుగుతున్నాయని, రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నాయని అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు, దీనికి వారు స్పందిస్తూ 25 ఎకరాల భూమి బస్ డిపో కోసం కేటాయిస్తున్నామని అన్నారు, అలాగే ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, కార్యదర్శి ఉమా మహేష్, శాఖ కార్యదర్శులు హరనాథ్, సహదేవ్ రెడ్డి,రాములు, శ్రీనివాస్ చారి,ఇమామ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

### దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



నేరేడు గోమ్ము నవంబర్ 19 వార్త మిర్రర్ : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రా లకు ఆదర్శం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఊరు –మన ప్రభుత్వం–మన పథకాలు" కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము గ్రామంలో రూ. 25లక్షల సీసీ రోడ్డు పనులకు,35లక్షల డ్రైనేజీ పనులకు,రూ. 5లక్షల పహరి గోడ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీం ద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు. ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, జడ్పీటీసీ కేతవత్ బాలు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, పీఏసీయస్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య,స్థానిక సర్పంచ్ పల్స బలమణివెంకటయ్య,ఎంపీపీ అరేకంటి ముత్యాలమ్మ రాములు,పల్స వెంకటయ్య,కో–అప్షన్ సభ్యులు పాషా,మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,కేతవత్ రవీందర్, బోడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్, ఎస్.కే.బషీర్, దూడ బావోజి, ముక్కమల్ల సాయన్న,వెంకటయ్య,ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మి, పంబలా అంజయ్య, రాజు నాయక్,చెన్న నాయక్,లావుడ్యా రమేష్ నాయక్,మకట్ లాల్,తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 25న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే పార్లమెంట్ మార్చ్ ని జయప్రదం చేయండి

### ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ వట్టేపు శివకుమార్



చందంపేట నవంబర్ 19 వార్త మిర్రర్ : చందంపేట మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25 న జరిగే పార్లమెంట్ మార్చ్ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ వట్టేపు శివకుమార్ మాట్లాడుతూ..మోడీ ప్రభుత్వం 10o2o3కి బదులుగా 5o3o3o4 నూతన జాతీయ విద్యావిధానం తీసుకువచ్చి విద్యను ప్రయివేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు. యువతకు స్ఫూర్తి అయిన భగత్ సింగ్, అంబేద్కర్, పెరియార్, నారాయణగురు వంటి వారి జీవిత చరిత్రలను పాఠ్యంశాల నుంచి తొలగించి బ్రిటిష్ వారికీ తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదడులో మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులపై మోడీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గత 8 సంవత్సరాల కాలంలో ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి లాంటి 36 ప్రీమియర్ విద్యాసంస్థలను వివిధ రాష్ట్రాలలో నెలకొల్పిన, తెలంగాణాలో ఒక్క విద్యాసంస్థను కూడా నెలకొ ల్పలేదని, విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు ఇప్పటికి నోచుకోలేదని జిల్లాకొక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలనీ చట్టం చెపుతున్న ఏర్పాటు చేయలేదని ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమల ఏర్పాటును మోడీ ప్రభుత్వం విస్మరిస్తున్నది. ఈ తరుణంలో ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ బిల్లును తీసుకు రావాలని నూతన విద్యావిధానం పేరుతో విద్యా కాషాయీకరణ కుట్రలను తిప్పికొట్టడానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నూతన జాతీయ విద్యావిధానం 2020 బిల్లును రద్దు చేయాలనీ తదితర సమస్యల సాధనకై ఛలో పార్లమెంట్ మార్చ్ కి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,శ్రీను ,వెంకట్, అనూష, శ్రీజ, శిరీష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన రామచంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామంలో సామ రామచంద్రయ్య అనారో గ్యంతో మృతి చెందాడు మృతుని కుటుంబానికి సాయిరాం మెడికల్ షాప్ యజమాని రాము అన్న 3200 రూపా యలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రములో షేక్ శంషాద్దీన్ రాచుర్ వెంకటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు




## చిన్నారిని దీవించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ తలకొండపల్లి ఎస్ పి నాయక్ గార్డెన్లోని పాతకోట గ్రామ పంచాయతీకి చెందిన రమేష్ నాయక్ కూతురి జన్మదిన వేడుకలో పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు సోమలింగం వార్డ్ నెంబర్ శ్రీను నాయ కులు పత్యా నాయక్, పీరియ నాయక్, రాంచదర్ నాయక్, దస్రు నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గుడి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

### గుడి నిర్మాణానికి 50వేల రూపాయలు అందించిన ఉప్పల రాములు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సి పాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లన్న దేవాలయ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూన్న అమనగల్ శ్రీ కృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు తోట గిరి యాదవ్ , ఉప్పుల రాములుయాదవ్ , ముక్కరి కృష్ణ యాదవ్ , నరమోని దశరథం, కావటి జంగయ్య, మరియు మల్లన్న టీం సభ్యుల అందరి సమక్షంలో గుడి నిర్మాణం పనులకు 50.000 రూపాయలు ఉప్పుల రాములు యాదవ్ ఇవ్వడం జరిగింది




## సగరుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

### సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : సగరుల న్యాయపరమైన డిమా ండ్లను నెరవేర్చాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్య క్షులు ఉప్పరి శేఖర్ సాగర్ డిమాండ్ చేశారు సగర సంఘం కార్యవర్గ విస్తరణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆత్మగౌ రవ భావన స్థలం కేటాయింపు తర్వాత తిరిగి మరో కమ్యూ నిటీకి ఇవ్వడం సగర జాతిని అవమానపరచడమే అవుతు ందని అందుకు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న కొందరు అధికా రులు కీలక మయ్యారని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఆత్మగౌరవాన్ని రక్షిస్తూ సగరులకు ముందుగా కేటా యించిన స్థలాన్ని యధావిధిగా కొనసాగించాలని అన్నారు. సగర సంగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పెండింగ్లో ఉన్న సిసి రోడ్డును పరిశీలించిన 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్ కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 19 : శనివారం 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 శివాలయం వద్ద పెండింగ్లో ఉన్న సిసి రోడ్డును పరిశీలించి, వీలైనంత త్వరగా నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఐలయ్య గౌడ్, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### ఎంపీడీవో చెన్నమ్మ

### ఘనంగా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 29/11 : తెలకపల్లి పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం, కాలుష్య నివారణ సాధ్యమని ఎంపీడీవో చెన్నమ్మ అన్నారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ స్వచ్ఛతారన్ ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛత ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకొని వాడాలని సూచించారు. అనంతరం స్థానిక నెహ్రూ చౌరస్తాలో మరుగుదొడ్ల ఏర్పాటు నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నమ్మ తో పాటు స్థానిక సర్పంచ్ సురేఖ బాలగౌడ్ ఎంపీ ఓ వెంకటయ్య ఏపీఎం నిరంజన్ ఏపీవో మల్లేష్ ఎస్ ఎస్ జి మహిళా సభ్యులు మండల సూపరిండెంట్ భాస్కర్ జి పి ఈవో భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ప్రక్కన ఉన్న పెట్రోల్ బంక్ వెనకాల నూతనంగా నిర్మించే ఎల్.బి.నగర్ నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని ఎల్.బి.నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏ.సీ.పి) శ్రీధర్ రెడ్డి మరియు ఎల్.బి.నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్.బి.నగర్ కూడలి ప్రధాన రహదారిపై ఉన్న పోలీస్ స్టేషన్ రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో పోతుండడంతో అట్టి పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉండడం పార్కింగ్ సదుపాయాలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది.దానిలో వారికి విశాలమైన భవనం కోసం మరియు చైతన్య పూరి పోలీస్ స్టేషన్ కూడా ఫ్రూట్ మార్కెట్ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న హాస్పిటల్ స్థలంలో కొంతమేర స్థలం కేటాయించాలని సుధీర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి నూతన పోలీస్ స్టేషన్ కోసం స్థలం ఇప్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ కోసం సరూర్ నగర్ స్టేడియం ప్రక్కన ఉన్న పెట్రోల్ బంక్ వెనుక ఉన్న సివిల్ సప్లై స్థలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించడం జరిగింది. సంబంధిత మంత్రి గంగుల కమలాకర్ అట్టి సివిల్ సప్లై స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ కోసం అనుమతి ఇవ్వడం జరిగింది.అలాగే ఫ్రూట్ మార్కెట్ స్థలంలో నిర్మించే హాస్పిటల్ స్థలంలో కొంతమేర స్థలంలో చైతన్య పూరి పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం కొంత స్థలం కేటాయించడం జరిగింది. అతి త్వరలోనే దానికి సంబంధించిన జీ.ఓ. విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగా సుధీర్ రెడ్డి పలువురు పోలీస్ ఉన్నత అధికారులచే కలిసి పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు కొప్పుల విఠల్ రెడ్డి భవాని ప్రవీణ్ కుమార్ నాయకులు గుజ్జ జగన్ మోహన రఘుమరెడ్డి జగదీశ్ యాదవ్ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 105వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



భువనగిరి నవంబర్ 19 వార్త మిర్రర్ : పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 105 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు ఈరోజు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారిజయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు ఈ దేశానికి చేసిన సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేనివని గరీబి హటావో నినాదంతో పేదలకు ఇండ్లు నిర్మించి బ్యాంకులను జాతీయ కరణ మరియు అలియన్ దేశాల అధ్యక్షురాలుగా పేదలకు భూ పంపిణీ కార్యక్రమం వ్యవసాయానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసే దిశగా పథకాలను ప్రవేశపెట్టి ఈ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లిన ఘనత ఇందిరాగాంధీ గారికి దక్కిందని ఈరోజు కేంద్ర ప్రభుత్వంలో మోడీ బిజెపి పాలన అందుకు వ్యతిరేకంగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను దిగజారుస్తూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతూ మధ్య తరగతి పేద ప్రజలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న ఈ మోడీ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో గద్దతించే విధంగా కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో బీసు కుంట్ల సత్యనారాయణ పోత్నాక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ ఎండి మజార్ అంగడి నాగరాజ్ బెండశ్రీకాంత్ ఎండి సలావుద్దీన్ కృష్ణ యాదవ్ కైరం కొండ వెంకటేష్ ఎండి షరీఫ్ తాడూరి నరసింహ ధర్మరాజు గుర్రం శ్రీను డాకూరి ప్రకాష్ జిట్ట మల్లారెడ్డి పోకల యాదగిరి ఎండి రఫీ ఉద్దీన్ గౌరీ మాదాసు గోవర్ధన్ గుమ్మడేల్లి రమేష్ చిక్కుల వెంకటేశం తాడూరి బాలరాజ్ ఉపేందర్ సమద్ ఎండి ఎజాజ్ ఎండి బుర్హాన్ ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగానికి అవసరమైన బడ్జెట్ కేటాయించాలి: అనురాధ. జిల్లా వ్యవసాయ అధికారి




భువనగిరి నవంబర్ 19 వార్త మిర్రర్ : తెలంగాణ లాంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రాల్లో రైతులకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ కోరారు. శనివారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగులు సంఘం భవనంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం తో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు వరి పంట తో పాటు జొన్న, సజ్జ లాంటి ఇతర చిరుధాన్యపు పంటలపై దృష్టి సారించాలని ఆమె కోరారు. జిల్లాలో ప్రస్తుతం 3 లక్షల ఎకరాల్లో వరి,1.25 వేల ఎకరాల్లో పత్తి, మరియు 8,500 ఎకరాల్లో కందులు,పెసర లాంటి చిరు ధాన్యాలు పండిస్తున్నారని ఆమె తెలిపారు. రైతులకు కూలీల బాధ లేకుండా గడ్డి తీసే మిషన్లు, దున్నడం కోసం ఉపయోగించే చిన్న చిన్న మిషన్లు సబ్సిడీ పై ఇవ్వాలని ఆమె కోరారు. వ్యవసాయ రంగం లో ముఖ్యంగా భూసార పరీక్షా,,పంటల ఉత్పత్తి, పాడి పి పెంచుటకు రైతులకు శిక్షణ, సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందించాలని ఆమె కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టానికి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి లేఖలు వ్రాసి తెలియజేయాలని ఆమె సూచించారు. వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరితగతిన కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. ధాన్యం తరుగు కింద ఒక కిలో కంటే ఎక్కువగా తీసుకుంటే, వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటకు కనీస మద్దతు ధర(ఎం ఎస్ పి) నిర్ణయించే విషయంలో ప్రభుత్వాలు రైతు పక్షపాతి గా ఉండాలని ఆమె అన్నారు. ఎవరైనా డీలర్లు కల్తీ విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు అమ్మితే, వారిపై పి డి యాక్ట్ నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో అగ్రి నెట్ వర్క్ జాతీయ కన్వీనర్ గురుప్రీత్ సింగ్ తో ఆన్లైన్ లో మాట్లాడుతూ దేశంలో 60 శాతం ప్రజలు వ్యవసాయ రంగం ఆధారంతో జీవిస్తున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధం గా ఉన్న పాడి, పౌల్ట్రీ, ఫిషరీస్ లకు కూడా బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో క్రియాశీలంగా పనిచేస్తున్నా ఆదివాసీ మహిళా కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. సమావేశానికి పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ నాయకులు శ్రీనివాస్, సీబీజీఏ నాయకులు సోమశేఖర్, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఎం డి మోలానా, బట్టు రామచంద్రయ్య, అంజయ్య,కొడారి వెంకటేష్,కానుగంటి శ్రీశైలం,హీరాలాల్, బాలకృష్ణ, యాదగిరిగుట్ట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, రిటైర్డ్ ఎం ఆర్ ఓ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ పులిపరుపుల మల్లేశం రైతులు నర్సయ్య, సత్యనారాయణ, కౌలు రైతులు పాల్గొన్నారు.

## టిడి వ్యాక్సినేషన్ క్యాంపులో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్



దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ : నవంబర్ 7వ తేదీ నుండి 19 వరకు ప్రభుత్వం చేపట్టిన టిడి వ్యాక్సినేషన్ క్యాంపులో భాగంగా శనివారం నాడు దేవరకొండలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యన్విటి రాజకుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యన్విటి మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారు విద్యతో పాటు విద్యతోపాటు క్రీడలలో, ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలలో పాల్గొనడం విద్యార్థుల హెల్త్ గురించి క్యాంపులు నిర్వహించడం, పలు సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం, సెంట్రల్ గవర్నమెంట్ చేపట్టిన అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం, సిబ్బందితోపాటు విద్యార్థి విద్యార్థినీలు ఎన్నో కార్యక్రమాలలో పాల్గొనడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు.టిడి టీకా ధనుర్వాతం డిఫ్తీరియాను నివారిస్తుందని డేటానస్ కండరాలు బాధాకరమైన దృఢత్వాన్ని కలిగిస్తుంది ధనుర్వతం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది నోరు తెరవలేకపోవడం మింగడంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా మరణంతో సహా, డిఫ్తీరియా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గుండె వైపల్యం పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది కాబట్టి 10 ఏళ్ల నుండి 16 ఏళ్ల విద్యార్థి విద్యార్థినీలకు తప్పనిసరి ఈ యొక్కటిడి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు వెన్నంటి ఉంటుందని అయన తెలిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాజకుమార్ రెడ్డి కి వారి సిబ్బందికి, వారి విద్యార్థి విద్యార్థినీలకు ధన్యవాదాలు తో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్ అన్వర్ రజిత విజయ కార్తీక్ సరస్వతి మెడికల్ సిబ్బంది ఇఫ్ఫాత్ భవాని అరుణ కవిత లక్ష్మి సుమలత వర్షి విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడి వ్యాక్సిన్ దాదాపు 250 మంది విద్యార్థినిలకు ఇచ్చారని మెడికల్ సిబ్బంది తెలియజేశారు.



## సగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించాలి

### తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం సగరులను నిర్మాణ రంగా కార్మికులుగా గుర్తించి 59 జీవోను సవరణ చేసి కనీసం 30% శాతం ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో రిజర్వేషన్లు సగరులకు ప్రభుత్వం కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ డిమాండ్ చేశారు కార్యక్రమంలో సగర సంగం నాయకులు సందుపట్ల రామ్ సాగర్ మహిళా నాయకురాలు లావణ్య లక్ష్మి పాల్గొన్నారు కల్లెట్ల నర్సింగ్ సాగర్ కల్లెట్ల అరుణ్ సాగర్. నరసింహ పాల్గొన్నారు



## బాలయ్య నగర్‌లో గంగారాం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 19 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: గాజులరామారం 125 డివిజన్ బాలయ్య నగర్ లో బీజేపీ నాయకులు గంగారాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కాషాయ జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి వివేకానంద ఎమ్మెల్యే అయ్యాడని, యువతకు నిరుద్యోగ భృతి హామీ ఏమైందని ప్రశ్నించారు. బస్తీలలో పేదలకు పింఛన్లు రావడం లేదని, ఎమ్మెల్యేకు సోయి ఉంటె ముందు పింఛన్లు ఇప్పించాలని డిమాండ్ చేసారు. బస్తీ లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు, బాలయ్యనగర్ బస్తీ నాయకులు రవి కుమార్, సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, బాలాజీ, ఈ నాగరాజు, వెంకట్, నాగరాజు, బుడ్డ, సూరి, వెంకట్ మరియు డివిజన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ పాల్గొన్న....చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి

రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం బడంగ్ పేట్ యందు ఈ రోజు 19-11-2022 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ జరిగినది. అంతకుముందు వారోత్సవాలలో భాగంగా ఈరోజు మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఝాన్సీ రాణి ఇందిరాగాంధీ ల జన్మదిన సందర్భంగా వారి ఫోటోలకు పూలమాల వేసి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. వారోత్సవాలలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముగింపు కార్యక్రమంలో ప్రముఖులచే బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించి వాటిని ఉపయోగించుకొని జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో బడన్గ్ పేట్ హైస్కూల్ హెచ్ ఎమ్ అర్జున్ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి జానకిరాములు మరియు కళాశాల అధ్యాపకులు శుస్మిత శ్రీనివాస చారి శంకర్ అనిల్ కుమార్ అనురాధ గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ముగింపు సభను విజయ వంతం చేశారు. గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ యాదయ్య జైహింద్ ప్రసన్న పిలోత్రి రాజు విష్ణు శరత్ కార్తీక్ గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కల్తీ ఆహారం గుర్తిస్తే కాల్ చేయండి



హైదరాబాద్, వార్త మిర్రర్, నవంబర్ 19 : మిర్చి బండి, బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నుంచి ఫైవ్ స్టార్ హెూటల్ వరకు స్థాయి ఏదైనా సరే చాలా చోట్ల కల్తీ ఆహారం అమ్ముతుండడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఇటీవల కల్తీ ఆహారం తిని పలువురు ఆసుపత్రిలో పాలైన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాదులో కల్తీ నిగ్గు తేల్చే మొబైల్ వాహనాన్ని జిహెచ్ఎంసి ప్రారంభించింది. జిహెచ్ఎంసి పరిధిలో కల్తీ ఆహారాన్ని గుర్తిస్తే వెంటనే 040 21111111 కి కాల్ చేయండి.



## హౌసింగ్ బోర్డ్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్ ఎల్ ఆర్

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్19: ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డ్ డివిజన్లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.రాగిరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త,నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్,పోలేపాక అంజయ్య, మల్లేష్,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పతి కుమార్, నాచారం డివిజన్ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వంజరి సంతోష్, నవీన్, రిజ్వాన్, జహీర్, యాకూబ్, సేమ్సన్ రమేష్, ఎం అంజయ్య,అంజయ్య,ఏలియా లాజర్,ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్,సుదర్శన్ రాజు,కప్పర సాయి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువులో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అనంతరం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్థానిక ప్రజల తో మమేకమై వారి యొక్క సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జకార్తాలో జరుగుతున్న ప్రపంచ కరాటే పోటీల్లో ఫైనల్‌కు ప్రణయ్‌శర్మ



ఆల్విన్ కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 19 : ఈ ఆదివారం జకర్త ఇండోనేషియాలో జరుగుతున్న ప్రపంచ ఏ సిరీస్ కరాటే పోటీల్లో భారత్ కు చెందిన ప్రణయ్ శర్మ 67 కేజీల విభాగంలో జపాన్, టర్కీ, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, జంటలను ఓడించి ఫైనల్ చేరుకున్నాడు. కరాటే మాస్టర్ అబ్దుల్ బాఖి ప్రణయ్ శర్మకు అభినందనలు తెలిపాడు. అనంతరం ప్రణయ్ శర్మ జకార్తా లో జరిగే ఫైనల్ కు బయలుదేరాడు, ఫైనల్లో గెలిచి భారతదేశానికి గోల్డ్ మెడల్ తీసుకురావాలని భారత దేశ క్రీడా అభిమానులు అందరూ కోరుకుంటున్నారు.

## అందుబాటులోకి వచ్చిన మొబైల్ ల్యాబ్





హైదరాబాద్, వార్త మిర్రర్, నవంబర్ 19 : దుకాణాలు హొటల్లు స్ట్రీట్ ఫుడ్ సెంటర్ల వద్ద ఆహార పదార్థాల నాణ్యతను పర్యవేక్షించేందుకు మొబైల్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చింది. ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ పేరిట ఏర్పాటు చేసిన మొబైల్ వాహనం ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రారంభించారు.ఎఫ్ ఎస్ఎస్ఎఐ రాష్ట్రానికి ఐదు మొబైల్ లాబరేటరీ వాహనాలను కేటాయించింది.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు చంద్రశేఖర్ రమేష్ నాయక్. కొండల్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామానికి చేందిన మేస్త్రి రామ చంద్రయ్య (ఫల్చు )అనారోగ్యానికి గురై మృతి చెందారు మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి మృతదెహానికి నివాళులు అర్పించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన 5000/ రూపాయలను మృతునీ కుటుంబ సభ్యులకు అందించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య,నర్సి రెడ్డి, మెండే కొండల్, చాంద్ పాషా,గోపాల్ రాజు పెంటయ్య బాలయ్య చెన్నయ్య, మహేష్,కొండల్, శ్రీశైలం రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు



## కెనరా బ్యాంక్ 117వ వ్యవస్థాపక దినోత్సవం

### పాడి రైతులకు చెక్కులు పంపిణీ చేసిన జెడ్పిటిసి దశరథ్ నాయక్, సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్లో కెనరా బ్యాంక్ 117వ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మరియు కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డిముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కెనరా బ్యాంక్ పాడి రైతులకు డైరీ లోన్ చెక్కులను పంపిణీ చేయగా, వివిధ మహిళా సంఘాలకు మహిళలు లోన్ చెక్కులను జడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ మరియు సర్పంచ్ లక్ష్మి నర్సింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అనురాధ డీజీఎం అశోక్, కెనరా బ్యాంక్ కడ్తాల్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణయ్య బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు లబ్ధిదారులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## అందరూ స్వచ్ఛత రన్ లో పాల్గొని గ్రామాన్ని ఓడిఫ్ గా గుర్తించాలి :: ఈపీఓ రామచంద్రయ్య

### ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవంలో భాగంగా మర్రిచెట్టుతండా : శ్రీనునాయక్

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ : గ్రామపంచాయతీ లో స్వచ్ఛత రన్ కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శ్రీను నాయక్ నవంబర్ 19 న ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా ,మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలో "స్వచ్ఛత రన్" (స్వచ్ఛత కోసం పరుగు) కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులు అందరితో పరుగు కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల అందరితోటి బహిరంగ మల మూత్ర విసర్జన చేయమని భ్రుతి ఇంటికి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ,ఇంటి నుండి వెలువడిన తడి చెత్త, పొడి చెత్తని సేకరించి గ్రామపంచాయతీ కి అందిస్తామని,అందరూ ఇంకుడు గుంతలు ,మరుగు దొడ్లను ఉపయోగించుకుంటామని 100 శాతం ఓడిఫ్ గా చేసి గ్రామపంచాయతీ కి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది...ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్, ఈసి చంద్రయ్య, పంచాయతీ సెక్రటరీ కీర్తి, కార్యదర్శి విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ సఖ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజ కొంటాం

### భారతదేశానికి అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణ

### దేవరకొండ ఎమ్మెల్యే,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



డిండి నవంబర్ 19 వార్త మిర్రర్ : రైతు పండించిన ప్రతి గింజ కొంటాం అని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.శనివారం డిండి మండలం గొనబోయినపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంస్కరణలు, పథకాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు.సాగు నీటిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో రాష్ట్రంలో అనూహ్యంగా పంట దిగుబడి పెరిగింది అని ఆయన అన్నారు. దళారుల బెడదను అరికట్టేందుకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది అని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలను గుర్తించి అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల బారి నుంచి అదుకుంటున్నారు అని ఆయన అన్నారు.ప్రభుత్వం గిట్టుబాటు ధర రూ.2060 అందిస్తున్నదున ఎండ భేటిన నాణ్యమైన దాన్యానని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు అని అన్నారు.పెట్టుబడి సాయంతో టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కొత్త చరిత్రను సృష్టించిందని రైతు శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగం లో నూతన ఒరవడి తికువచ్చిన ఘనత బంగారు తెలంగాణ స్వాపనికుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దని ఆయన గుర్తుచేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోని విధంగా రైతులకు పెట్టుబడి ఎకరానికి పంటకు 5000 రూపాయలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని ఆయన అన్నారు.దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వైపే చూస్తున్నాయి అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.రైతు బంధు,రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.సాగునీటి పథకం వల్లే అద్భుత ఫలితాలు రావడం జరిగింది అని ఆయన తెలిపారు.భారతదేశానికి అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణ మారింది అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి, పీఏసీయస్ చైర్మన్లు తుం నాగార్జున్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,స్థానిక సర్పంచ్ అలివేలు,%ూజూ% వైస్ చైర్మన్ మల్లయ్య,కో-అప్షన్ సభ్యులు జంగిర్,రాఘవ చారి,గద్దర్ శ్రీను,శంకర్ నాయక్,వాడిత్య బాలు,ఎంపీటీసీలు సర్య నాయక్,వెంకటయ్య,బోడ్డుపల్లి జయంత్,బోడ్డుపల్లి కృష్ణ,అర్జున్,హర్యా నాయక్,లక్ష్మణ్ నాయక్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట



ఉప్పల్,వార్త మిర్రర్,నవంబర్19:గ్రేటర్ హైదరాబాద్ లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని మంత్రి చామకుర మల్లారెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం లోని చిలుకానగర్ లో రూ. 2 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్డు,స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శనివారం రాష్ట్ర ఉపాధి,కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,ఉప్పల్ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రేటర్ లో గతంలో కంటే ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధులు కేటాయించడం జరుగుతున్నదని అన్నారు.సిగ్నల్ రహిత రవాణా వ్యవస్థను కోసం ఫ్లైఓవర్ లు,అండర్ పాసులు,సి.ఆర్.ఎం.పి ద్వారా రోడ్ల అభివృద్ధితో పాటుగా ట్రాఫిక్ సమస్య నివారణకు జంక్షన్ అభివృద్ధి చేసి సులభతరంగా వెళ్లేందుకు,పాదచారుల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మేయర్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో శాసనసభ్యుల కృషి మేరకు ఎంతో అభివృద్ధి జరుగుతుందని,లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణకు స్టార్మ్ వాటర్,విడిసిసి రోడ్ల అభివృద్ధికి రూ.2000 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి హైదరాబాద్ రూపురేఖలు మారాయని అన్నారు.గ్రేటర్ నలువైపులా ఎస్ అర్ డి పి ఫలాలు అందుబాటులోకి రావడం జరుగుతున్నదని,ఉప్పల్ భగాయత్ భూములు ఎన్నో ఏళ్ల సమస్యలు ఎవ్వరూ పరిష్కరించలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల సమస్యలను పరిష్కరించారని అన్నారు.ఎల్ బి నగర్, పీర్జాదిగూడ ప్రాంతంలో ఈ 250 ఎకరాల సమస్యను 118 ఉత్తర్వు జారీ చేసి పరిష్కారం చేసినట్లు మంత్రి కే.టి.ఆర్ చొరవ తీసుకోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,జోనల్ కమిషనర్ పంకజ,ఎస్.ఈ అశోక్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ రెడ్డి,ఏఈ రాజకుమార్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి,బన్నల ప్రవీణ్ ముదిరాజ్,కాటేపల్లి రవీందర్ రెడ్డి,చిలకనగర్ డివిన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్,ఈరెల్లి రవీందర్ రెడ్డి,కొంపల్లి రవీందర్,రాజ్ కుమార్, వి. బి.నరసింహ,కొండల్ రెడ్డి కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధి

### మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



డిండి నవంబర్ 19 వార్త మిర్రర్ : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం డిండి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యర్డ్ లో రూ.1.04కోట్లతో నిర్మించిన షాపింగ్ మాల్ (కాంప్లెక్స్ )ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయి అని ఆయన అన్నారు.మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. రైతుల కోసం రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. గతంలో వ్యవసాయం దండగా అంటే స్వరాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. రైతు బంధు పథకం ద్వారా రెండు పంటలకు పెట్టుబడి సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతల కష్టాలు తీరాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,శిరందాసు కృష్ణయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి, పిఎసిఎస్ y చైర్మన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు,స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న,, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్య,కో-అప్షన్ సభ్యులు జంగిర్,మార్కెట్ డైరెక్టర్లు బొడ్డు గోపాల్ గౌడ్,వాడిత్య బాలు,బోయపల్లి రాములు గౌడ్,ఎర్ర యాదగిరి,మేకల కాశన్న,గెలమోని శ్రీను,రాఘవ చారి,కలిమ్, గుర్రం రాములు,వెంకటయ్య, బోడ్డుపల్లి సంజీవ,సూరి,బోడ్డుపల్లి జయంత్,తిరపతయ్య,శ్రీనివాస్ గౌడ్,వెంకట్రామ్,వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాయే అందరికి అండ

### సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష

### అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ లో చేరికలు

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



డిండి నవంబర్ 19 వార్త మిర్రర్ : గులాబీ జెండాయే అందరికి అండ అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన 20మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి గులాబీ కండువ కప్పి పార్టీలోకి దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేవరకొండ నియోజకవర్గం తో పాటు రాష్ట్రం లో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, కొత్త పాత తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ ఒక్క టిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు.అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని తెరాస పార్టీలో కేసీఆర్ నాయకత్వంలో అందరూ పని చెయ్యాలని టిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,ఉపుగంటి అంజల్ రావు,బోడ్డుపల్లి సంజీవ,సూరి,జాన్ రెడ్డి,అబ్దుల,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# చింత బావిలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం



దేవరకొండ నవంబర్ 19 వార్తా మిర్రర్ : ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం లో భాగంగా చింతబావి గ్రామపంచాయతీ లో స్వచ్ఛత రన్ కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్..గ్రామపంచాయతీ పరిధిలో "స్వచ్ఛత రన్" కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులు అందరితో పరుగు కార్యక్రమం నిర్వహించారు... వారు మాట్లాడుతూ గ్రామస్థుల అందరి తోటి బహిరంగ మల మూత్ర విసర్జన చేయమని ప్రతి ఇంటికి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ,ఇంటి నుండి వెలువడిన తడి చెత్త, పొడి చెత్తని సేకరించి గ్రామపంచాయతీ కి అందిస్తామని, అందరూ ఇంకుడు గుంతలు ,మరుగు దొడ్లను ఉపయోగించుకుంటామని 100 శాతం ఓడిఎఫ్ ఒగా చేసి గ్రామపంచాయతీ కి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గొడుగు లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి చలమల్ల విజయ్, ఏపీవో రామ చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038